నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023 | RAJANNA SIRCILLA | 3

## ఓటేద్దాం రండి



ఓటు.. మన చేతిలో వజ్రాయుధం. ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్రహ్మాస్త్రం. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి ఇదే శక్తివంతమైన ఆయుధం. అదే మెరుగైన సమాజానికి బాటలు వేస్తుంది. మీ, మీ పిల్లల భవిష్యత్తు నిర్ణయిస్తుంది. ఇప్పుడా అస్త్రం సంధించే సమయం ఆసన్నమైంది. ఓటరు మహాశయులారా ఈ రోజు మీదే. మీకు మేలుచేసిందెవరో ఆలోచించండి. ఆగమాగం కాకుండా విచక్షణతో ఓటు వేయండి.



**ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు, ఓటర్ల సంఖ్య వివరాలు**

| నియోజకవర్గం | అభ్యర్థులు | ఓటర్ల సంఖ్య |
|---|---|---|
| సిరిసిల్ల | 21 | 2,44,426 |
| వేములవాడ | 16 | 2,22,251 |
| కరీంనగర్ | 27 | 3,55,054 |
| చొప్పదండి | 14 | 2,32,990 |
| మానకొండూర్ | 10 | 2,21,613 |
| హుజూరాబాద్ | 22 | 2,49,558 |
| హుస్నాబాద్ | 19 | 2,42,177 |
| జగిత్యాల | 15 | 2,31,468 |
| కోరుట్ల | 15 | 2,40,855 |
| ధర్మపురి | 15 | 2,26,880 |
| పెద్దపల్లి | 17 | 2,54,266 |
| రామగుండం | 23 | 2,21,019 |
| మంథని | 21 | 2,36,442 |





సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రి పరిశీలిస్తున్న సిబ్బంది

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ తెరలను పరిశీలిస్తున్న అధికారులు

# నేడే పోలింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఉదయం 7 నుంచి సాయంత్రం 5దాకా పోలింగ్

- రెండు అసెంబ్లీ స్థానాల బరిలో 37 మంది అభ్యర్థులు
- 4,66,677 మంది ఓటర్ల చేతిలో భవితవ్యం
- జిల్లావ్యాప్తంగా 547 కేంద్రాలు
- జిల్లాలో 100 సమస్యాత్మక కేంద్రాలు
- విధుల్లో సుమారు 1310 మంది సిబ్బంది
- 1700మంది పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లు
- 3న ఓట్ల లెక్కింపు

.. 8లో

అసెంబ్లీ సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. నేడు జరిగే ఎన్నికల సమరానికి జిల్లా యంత్రాంగం రెడీ అయింది. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5దాకా పోలింగ్ జరగనుండగా, అందుకు అన్ని ఏర్పాట్లూ చేసింది. మొత్తంగా 547పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని బుధవారమే పంపింది. జిల్లాలో 100 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించింది. రెండునియోజకవర్గాల పరిధిలో 37 మంది అభ్యర్థులు బరిలోకి దిగగా, 4,66,677 మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఎన్నికల నిర్వహణకు 1,310 మంది సిబ్బంది, అధికారులు విధులు నిర్వర్తిస్తుండగా, 1,700 మంది పోలీసులు బందోబస్తులో తలమునకలు కానున్నారు. పోలింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నారు.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)

## తిన్న రేవు తల్వాలె

- మంచి చేసినోళ్లను మేం మర్చిపోం
- నాడు అరిగోస పడ్డం.. నేడు సంబురంగా ఉన్నం
- కేసీఆర్‌తోనే మా జీవితాలు బాగుపడ్డయ్
- 24 గంటల కరెంట్‌తో మా కష్టాలు తీరినయ్
- ధరణి పోర్టల్‌తో భూ వివాదాలు పోయినయ్
- కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకటి రోజులొస్తయ్
- మాకు అండగా నిలిచిన కేసీఆర్ వెంటే ఉంటం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు



కాంగ్రెస్ పాలనల ఎవుసందారులు మస్తు గోసపడ్డరు. ఎవరు పట్టించుకోక చావుదుఃఖం చూసిన్రు. నాకు మూలసాల శివారుల రెండెకారులుంటే, అది ఒక్క వానకాలంలనే పండేది. అది కూడా చివరిదాకా నమ్మకమే ఉండకపోయేది. యాసంగిలనైతే బీడే ఉండేది. బాయి తవ్వినా ప్రయోజనం లేకుండె. సక్కగ కరెంట్ లేకుండె. నీళ్లు లేకుండె. పంట కండ్ల ముందే ఎండుతున్నా ఏం చేయలేక కండ్లనీళ్లు పెట్టుకున్నం. కానీ, తెలంగాణ అచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ మాకు అంతా మంచి చేస్తున్నడు. రైతుబంధుతో పెట్టుబడి బాధలు తీర్చిండు. 24 గంటల కరెంట్ ఇస్తున్నడు. ఇప్పుడిప్పుడే సంతోషంగా ఎవుసం జేసుకుంటున్న. రెండు పంటలు మంచిగా పండిత్తున్న. ధరణి తెచ్చి మా భూములకు రక్షణ కల్పించిండు. గింత మంచిగున్న టైంల మళ్ల కాంగ్రెసోళ్లు అచ్చి అడ్డంపొడుగు మాట్లాడుతున్నరు. మూడు గంటల కరెంట్ సాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్రు. ధరణి ఎత్తేస్తమంటున్రు. ఇప్పుడే గిట్ల ఆగం పట్టిస్తున్నరు. కానీ, మేం మాత్రం వాళ్లను నమ్మనే నమ్మం. నమ్మితే మళ్ల చీకటి రోజులు తెస్తరు. రైతుల బతుకులు ఆగం చేస్తరు. అయినా రైతులు మంచి చేసినోళ్లను ఎట్ల మరిచిపోతరు. తిన్న రేవును కచ్చితంగా తలుస్తరు. అండగా నిలిచిన కేసీఆర్ వెంటే నడుస్తరు.

- ఎండ్రాల రాజు, రైతు, మామిడిపల్లి, (కోనరావుపేట)

..మధ్యపేజీలో

## వందశాతం ఓటింగ్ నమోదు కావాలి

- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- కథలాపూర్‌లో కార్యకర్తలకు అవగాహన

.. 2లో



## ప్రజలే నా బలం.. బలగం

- అభివృద్ధిని చూసి మళ్లీ గెలిపించండి
- చివరి శ్వాస వరకు మీకు సేవ చేస్త
- స్థానికేతరులతో అభివృద్ధి కుంటుపడుతుంది
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె
- దీక్షా దివస్ సందర్భంగా బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన రవిశంకర్

.. 6లో